# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 18, డిసెంబరు, 2014

కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని, డిమాండ్లు నెరవేరుస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హామినిచ్చారు. కులదీప్ సహానీ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు గురువారం సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు వివరించారు. సెటప్ బాక్సులను తప్పనిసరి చేస్తూ వచ్చిన నిబంధనలు తమకు నష్టదాయకంగా ఉన్నాయని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అనువైన మార్గాన్ని అన్వేషించాల్సిందిగా ముఖ్యమంత్రి అధికారులను కోరారు. తెలంగాణలో పోల్ టాక్స్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

---

సిపిఆర్ఒ టు సిఎం